పడుకుంటారు. హీరోయిన్ యింకాస్కా న్నిద్రపోతుంది. హీరో ధనికుడు ఆ కటిక నేల మీద పడుకోలేక లేచి కూర్చుంటాడు. ఇంతలో పెద్ద మెరుపు! ఆ కాంతిలో చిరిగిన బట్టల్ని విలన్ చేత యింకా చింపించుకుని అర్ధనగ్నంగా పడుకున్న హీరోయిన్ అందాలు చూసి అతని మతి చెడుతుంది. దూరంగా పిడుగు పడుతుంది. హీరో విలనయి పోతాడు. హీరోయిన్‌ని దారుణంగా రేప్ చేస్తాడు.

"బాప్‌రే!" అంది అవతల అమ్మాయి భయంగా.

పుల్ రే గర్వంగా నవ్వేడు. "ఇక్కణ్నుండి అసలు కథ ప్రారంభమవుతుంది చాల కొత్త టెక్నిక్స్ ప్రవేశ పెడుతున్నాం" అన్నాడు.

"నిజంగా మీ తెలివి తేటలకి మెచ్చుకో కుండా వుండ లేక పోతున్నాను. ఆంధ్రదేశం మిమ్మల్ని కన్నందుకు ఆమెకు నా జోహార్లు" అందామ్మాయి.

"థాంక్యూ!" అన్నాడు పుల్ రే ఆనందంగా.

"మీ టైము వేస్టు చేస్తున్నానేమో! ఉంటాను" అందామ్మాయి.

"బై" అన్నాడు పుల్ రే.

ఫోన్ క్లిక్ మంది.

* * *

పెన్ టేబుల్ మీద వుంచి భారంగా కళ్ళు మూసుకున్నాడు పుల్ రే. అతని ముఖం అలసటగా వున్న అతని మనసు సంతోషంతో దూది పింజెలా తేలి పోతోంది.

ఆ రోజు అతను ఒక కాంప్లికేటెడ్ సీన్‌ని పూర్తి చేసేడు. ఎన్నో హాలీవుడ్ పిక్చర్స్ నుండి అరువు తెచ్చుకొని తెలివి తేటల్ని—'ఇది' అంటూ తెలియకుండా కలగలపు చేసి సరికొత్త సీన్ తయారు చేసేడు. ఈ సారితో జనం తనకి నీరాజనం పట్టాల్సిందే! పుల్ రే సాటి పుల్ రే మాత్రమేనని జేజేలు కొట్టాల్సిందే!

కొన్ని పత్రికలు అతన్ని కాపీడైరక్టరు అని, బ్లూఫిలిం దర్శకుడని వ్యాఖ్యానించటం అతని చెవిన పడక పోలేదు.

పుల్ రే వాటిని ఖాతరు చెయ్యడు. ఆ మాటకొస్తే కాపీ కొట్టని వాడెవడు! ఎవరో కష్టపడి రాసిన పుస్తకాలు దగ్గర పెట్టుకుని పేరాలు అటుతిప్పి—యిటు తిప్పి పుంఖాను పుంఖాలుగా రాసి పడేసే వాళ్ళని మహా రచయితలుగా రచయిత్రులుగా గుర్తించి వాళ్ళ రచనల కోసం అందరూ ఎగబ్రాకడం లేదా? పైకి రావాల్సిన వాడెవడూ యిలాంటివి లెక్కచేయ కూడదు' అను కుంటాడు పుల్ రే.

ఫోన్ గణగణ లాడింది.

పుల్ రే గొంతు సవరించుకుని రిసీవర్‌లో 'హలో" అన్నాడు.

"పుల్ రే గారా?" అంది అవతలి మగ కంఠం.

"ఎస్" అన్నాడు

"రంభలో వున్నారా!"

"అవును" అన్నాడు ఓపిగ్గా.

"సార్, సార్! మాకో చిన్న సాయం చేసి పెడతారా!"

"ఏవిటో తొందరగా చెప్పండి. నేను బిజీగా వున్నాను" అన్నాడు పుల్ రే చిరాగ్గా.

"ఏం లేదు సార్! నేను మీ ఫాన్‌ని! ఆమాటకొస్తే మా కాలేజీ అంతా మీ ఫాన్లే! మాకో సరికొత్త రేప్ విధానం కావాలి! తొందరగా చెప్పండి సార్!" అన్నాడా కుర్రాడు హడావుడి పడి పోతూ.

ఆమాటలకు పుల్ రే గతుక్కుమన్నాడు.



"ఎందుకు? మీరు కూడా ఏదైనా సినిమా తీస్తున్నారా?" అన్నాడు ఆశ్చర్యంగా.

"మా కంత ఓపిక, తీరుబడి లేవు సార్! మీ సినిమాలు చూసిన ఇన్స్పిరేషన్‌తో మేమో ఎడ్వంచర్ చేయాలను కుంటున్నాం సార్! ఈ రోజు మాకో చక్కటి అమ్మాయి దొరికింది. మీ సినిమా హీరోయిన్‌లా చాల పొగరు బోతుది! ఈ పిల్లని మేం రేప్ చేయాలను కుంటున్నాం. మేం పదిమంది వున్నామనుకోండి. ఇప్పుడు మాకొచ్చిన సమస్య—ఏరకంగా రేప్ చేయాలన్నది! అందుకే మీ సలహా తీసుకోవాలని నిర్ణయించుకున్నాం. తొందరగా చెప్పండి సార్!" అన్నాడా కుర్రాడు తొందర పెట్టేస్తూ.

పుల్ రే నివ్వెర పోయేడు.

"ఆర్ యూ జోకింగ్?" అన్నాడు.

"నో సర్! నాటెటాల్! కావాలంటే మీరు మీ కెమేరాతో సహా వచ్చి ఈ సన్ని వేశాన్ని చిత్రించుకొని మీ రాబోయే సినిమాలో యిరికించుకుని గొప్ప పేరు సంపాదించుకో వచ్చు. ఈ దెబ్బతో మీకు 'రేపు ప్రవీణ' గాని 'రేపురత్న' కాని ఖాయం" అన్నాడతను ఉత్సాహంగా.

పుల్ రే మాట్లాడ లేదు.

"ఏం సర్? మాట్లాడరేం? పోనీ మీరు నడిరాత్రి ఆడదిలో చిత్రించినట్లు తండ్రిని తెచ్చి కట్టేసి అతని ఎదుట కూతుర్ని రేప్ చేసినట్లు చేయ మంటారా? ఇది బాగుంటుంది కదు సర్! పైగా మాంచి ఎడ్వంచరస్‌గా వుంటుంది." అన్నాడు.

పుల్ రేకి ఏవీతోచటం లేదు.

"ఇక్కడ మాకు టైమయి పోతుంటే ఏమిటిసార్ ఆలోచన! సరే యిదే ఫిక్స్ చేసేద్దాం! మరి మీరు తొందరగా వచ్చేస్తారా! మేమింక వెయిట్ చెయ్యలేం!"

ఈ సారి పుల్ రే వులిక్కి పడ్డాడు.

"నేనా? ఎందుకు?"

"ఓహో అసలు సంగతి చెప్పలేదు కదూ! సారీ సర్! ఇప్పుడే అందిన వార్త! ఆ అమ్మాయి పేరు సురేఖ! పుల్లారావు గారి అమ్మాయినని చెప్పింది. తీరాచూస్తే ఆ పుల్లారావుగారు మీరేనని తెలిసింది. భలే తమాషాగా వుంది కదూ! మేం అనుకున్న ప్రకారం మీరు వెంటనే బయల్దేరాలి!"

పుల్ రే నవనాడులూ కృంగి పోయేయి!

గుండె స్పీడు పెరిగింది.

పెదవులు తడి ఆరి పోతున్నాయి!

ఆ ఎ.సి.గదిలో వడ దెబ్బ కొట్టిన మనిషిలా డీలా పడిపోయేడు.

పుల్ రే వేపు నుండి రెస్పాన్స్ లేక పోవడంతో ఆ కుర్రాడు వినుగెత్తి "మీరు జాప్యం చేస్తే మేమింకో గకంగా రేప్ చేయాల్సి వుంటుంది. మీ కిష్టమయితే వెంటనే బయల్దేరండి. మా అడ్రెస్ పేస్ నెంబర్ 46, అడయార్ " అంటూ పెట్టేసేడు.

పుల్ రే లేచి నిలబడ్డాడు. అతనికేం చేయాలో తోచటం లేదు.

అందమైన తన ఒక్కగానొక్క కూతురి భవిష్యత్తు తలచుకొని అతనికి మతి పోతోంది.

"పోలీస్ రిపోర్టు యిస్తే..?" అనుకున్నాడో క్షణం.

వెంటనే ఆ నిర్ణయాన్ని మార్చుకున్నాడు. అలాచేస్తే బజారులో తన పరువు పోతుంది. మెల్లిగా ఈ చిక్కుముడి తనే విప్పుకోవాలి!

